ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 17.04.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. నాలుగవ విడత లోక్ సభ ఎన్నికల నోటిఫికేషన్ రేపు విడుదలవుతుంది. తెలంగాణలోని 17 స్థానాలు , ఆంధ్రప్రదేశ్ లోని 25 స్థానాలకు నాలుగవ విడతలో ఎన్నికలు జరగనున్నాయి.

2. రాష్ట్రంలో బిజెపి అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులు , బిజెపి పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు పాల్గొంటారని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ తెలిపారు.

3. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారన్న ఆరోపణపై బిఆర్ఎస్ అధినేత , మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు కు భారత ఎన్నికల సంఘం నోటిసులు జారీ చేసింది.

4. రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు శ్రీరామ నవమి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. భద్రాచలంలో వేలాది మంది భక్తుల సమక్షంలో రాములవారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.

5. రాష్ట్రంలో పలు జిల్లాల్లో వచ్చే మూడు రోజుల పాటు ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరగవచ్చునని వాతావరణ శాఖ తెలిపింది.

NOTIFICATION

నాలుగవ విడత లోక్ సభ ఎన్నికల నోటిఫికేషన్ రేపు విడుదల కానుంది. ఈ విడతలో 9 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో 94 లోక్ సభ స్థానాల్లో ఎన్నికలు జరుగుతాయి.

తెలంగాణలోని 17 సీట్లు, ఆంధ్రప్రదేశ్ లోని 25 స్థానాల్లో నాలుగవ విడతలో ఎన్నికలు జరుగుతాయి. 4వ విడత ఎన్నికుల మే నెల 13వ తేదీన ఎన్నికలు జరగనుండగా, రేపటి నుంచి నామినేషన్ ప్రక్రియ మొదలవుతుంది. నామినేషన్లు దాఖలు ప్రక్రియకు ఈనెల 25 చివరి తేదీ కాగా ఈ నెల 26వ తేదీన పరిశీలన జరుగుతుంది. అలాగే నామినేషన్లు ఉపసంహరించుకోవడానికి ఈ నెల 29 చివరి తేదీ. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఎన్నికకు, ఆంధ్రప్రదేశ్ లోని 175 అసెంబ్లీ స్థానాలకు కూడా రేపు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుంది.

DESK

**LAXMAN:**

రాష్ట్రంలో పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేటప్పుడు కేంద్ర మంత్రులు, బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సహా బిజెపి అగ్రనేతలు వారి వెంట ఉంటారు. పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె లక్ష్మణ్ ఈరోజు హైదరాబాద్‌లో విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేసే సమయంలో పార్టీ సీనియర్ నాయకుడు , రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వచ్చే శుక్రవారం రాష్ట్రానికి రానున్నట్లు ఆయన తెలిపారు. డాక్టర్ లక్ష్మణ్ ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ... ప్రతిపక్ష ఎజెండా విభాజిత్ ఎజెండాగా ఉంటే, బిజెపి ఎజెండా వికసిత్ భారత్ ఎజెండా, 10 ఏళ్ల విజయాలు, అభివృద్ధిగా ఉందని చెప్పారు.

**MSL**

EC KCR

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు బిఆర్ఎస్ అధినేత , మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావుకు కేంద్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. సిరిసిల్లలో జరిగిన ఎన్నికల సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని అంటూ... చంద్రశేఖరరావు పైన కాంగ్రెస్ నేత నిరంజన్ రెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. తనపై వచ్చిన ఆరోపణలపై రేపు ఉదయం 11 గంటల కల్లా సమాధానం చెప్పాలని , చంద్రశేఖర్

రావును ఎన్నికల సంఘం ఆదేశించింది. ఒకవేళ నిర్ణీత సమయంలో స్పందించకపోతే , తగిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల సంఘం తెలిపింది.

**DESK**

**KTR:**

బిజెపి మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని సవరించి , ఎస్సీ, ఎస్టీ ల రిజర్వేషన్లు తొలగించే ఆలోచనలతో ఉందని, బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు . ఆదిలాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం , బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... బడుగు బలహీనర్గాలకు పొంచి ఉన్న ముప్పు గురించి ఆయన వివరించారు. అలాగే ఉత్తరప్రదేశ్, కర్ణాటకలోని ముఖ్య బిజెపి నేతలు రానున్న లోక్ సభ ఎన్నికల్లో , తాము 2/3 వ వంతు మెజారిటీతో గెలిస్తే రాజ్యాంగాన్ని సవరిస్తామని , ఎస్సీ, ఎస్టీ ల రిజర్వేషన్లను తొలగిస్తామని బహిరంగంగా ప్రకటించారని ఆయన అన్నారు. బిజెపి వ్యూహాన్ని గుర్తించి , దానికి తగ్గట్టుగా ఓట్లు వేయాలని దళితులు, ఆదివాసీలకు రామారావు విజ్ఞప్తి చేశారు.

DESK

**SEIZURES:**

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన దగ్గర నుంచి హైదరాబాద్‌లో ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు ఇప్పటి వరకు 14 కోట్ల 31 లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, మోడల్ కోడ్ ఉల్లంఘించిన కేసులకు సంబంధించి 2 కోట్ల 13 లక్షల రూపాయల విలువైన ఇతర వస్తువులను కూడా స్వాధీనం చేసుకున్నారు. 20 వేల 4 వందల లీటర్లకు పైగా కల్తీ మద్యాన్ని కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు హైదరాబాద్ ఎన్నికల అధికారి , జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్ రోస్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు అధికారులు 185 కేసులు నమోదు చే సి, 181 మందిని అరెస్టు చేశారు. 200 ఫిర్యాదులు దాఖలు నమోదయ్యాయి. షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి

జిల్లాల్లో   2,800 ఆయుధాలు లొంగిపోయాయని      251 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని తెలిపారు. గడిచిన 24 గంటల్లో 28 లక్షల 28 వేల నగదు పట్టుబడింది.

**MSL**

**BRS:**

లోక్ సభ ఎన్నికల నేపధ్యంలో రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిని సమీక్షించేందుకు బిఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత చంద్రశేఖరరావు రేపు తెలంగాణ భవన్ లో సమావేశం నిర్వహిస్తారు. మే 13వ తేది వరకు ఆచరించవలసిన రాజకీయ వ్యూహాల గురించి ఎన్నికల ప్రచార ప్రణాళిక గురించి ఆయన చర్చిస్తారు. పార్టీ అభ్యర్థులకు బీ ఫారాలు పంపిణి చేస్తారు. ఎన్నికల ఖర్చుకు సంబంధించిన 95 లక్షల రూపాయల చెక్కులను కూడా పంపిణి చేస్తారు.

**DESK**

**SRIRAMA NAVAMI:**

శ్రీరామ నవమి పర్వదినాన్ని ఈరోజు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. తెలంగాణా వ్యాప్తంగా రామాలయాలతో పాటు ప్రధాన కూడళ్లలో వేసిన ప్రత్యేక పందిళ్ళలో సీతారామ కళ్యాణ ఉత్సవాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. భద్రాచలం లో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా స్టేడియం లో జానకిరాముల కల్యాణాన్ని భక్తులు కనులారా వీక్షించారు . శ్రీరామ నవమి సందర్భంగా తరలివచ్చిన భక్తులతో భద్రాచల క్షేత్రం కోలాహలంగా మారింది   .   ఉదయం   10.30   గంటలకు తిరుకల్యాణ మహోత్సవం   , మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో కల్యాణ క్రతువులు ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు.  భక్తులు కల్యాణాన్ని తిలకించేందుకు ఏర్పాటు చేశారు  . తెలంగాణ ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి స్వామివారికి ముత్యాల తలంబ్రాలు  , పట్టు వస్త్రాలను సమర్పించారు .  కళ్యాణ మహోత్సవాన్ని మంత్రులు భట్టి విక్రమార్క   ,  పొంగులేటి శ్రీనివాసరెడ్డి,   కొండ సురేఖ వీక్షించారు  .  భక్తులు సేద తీరేందుకు దేవస్థానం ఆధ్వర్యంలో పట్టణంలో పలుచోట్ల షామియానాలు  ,  చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు   .  రేపు శ్రీరామ మహాపట్టాభిషేకం నిర్వహించనున్నారు. హైదరాబాద్ లో శ్రీరామ శోభాయాత్ర కొనసాగుతోంది.

కాగా ఈ యాత్ర సీతారాం బాగ్ రామ మందిరం నుంచి ప్రారంభమైంది. సుల్తాన్ బజార్ హనుమాన్ వ్యాయామశాళ వద్ద ముగుస్తుంది.

**MSL/PTC, KMM**

**PONNAM:**

కరీంనగర్ జిల్లా లో రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లంతుకుంట శ్రీ సీతారాముల కల్యాణ వేడుకులలో రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు పాల్గొన్నారు. వారు ప్రత్యేక పూజలు చేశారు. ఇల్లంతకుంటలో శ్రీరామ నవమి వేడుకలను రాష్ట్ర స్థాయిలో నిర్వహించేందుకు తాను కృషి చేస్తానని ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ చెప్పారు.

**PTC, KRMNR**

**TS RTC:**

భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి వారి కళ్యాణోత్సవ తలంబ్రాలను ఇంటివద్దే భక్తులకు అందజేసేందుకు తెలంగాణ ఆర్టిసి ఏర్పాట్లు చేసింది. దేవాదాయ శాఖ సహకారంతో తలంబ్రాలు సరఫరా చేసే బాధ్యతను ఆర్టిసి చేపట్టిందని సంస్థ ఎండి విసి సజ్జనార్ తెలిపారు. భక్తులు టిఎస్ ఆర్టిసి లాజిస్టిక్స్ కేంద్రాల్లో 151 రూపాయలు చెల్లించి వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.

**PN**

**HEATWAVE:**

వచ్చే మూడు రోజుల్లో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రత 2 నుంచి 3 డిగ్రీలు పెరగవచ్చు. ఈ మేరకు వాతావరణ శాఖ కొమరమ్ భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రీ కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలకు హెచ్చరికలు జారీ చేసింది.

**PN**

**FLIGHTS:**

దుబాయ్ లో భా రీ వర్షాల కారణంగా భారత్-దుబాయ్ మధ్య 28 విమానాలు రద్దు అయ్యాయి. వీటిలో మన దేశం నుంచి దుబాయ్ కు వెళ్లేవి 15 కాగా, అక్కడి నుంచి వచ్చేవి 13 వరకు ఉన్నాయి. దుబాయ్ విమానాశ్రంయలో చెకిన్స్ ని నిలిపివేశారు. ఈ మేరకు ప్రయాణికులకు సమాచారం అందిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రమయంలో భారీ వర్షాల కారణంగా విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**DESK**

**PADDY:**

జనగామ వ్యవసాయ మార్కెట్లో ధాన్యం కొనుగోళ్లు పున ప్రారంభమయ్యాయి. ధాన్యాన్ని తక్కువ ధరకు కొంటున్నారన్న రైతుల ఆందోళనలతో ఈనెల 10వ తేదీ నుంచి మార్కెట్లో కొనుగోళ్లు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో ముగ్గురు ట్రేడర్లపై అధికారులు కేసులు కూడా పెట్టడంతో వారు కొనుగోళ్లకు దూరంగా ఉన్నారు. నిన్న సాయంత్రం ట్రేడర్లు, రైతుల మధ్య తేమ ఉన్న ధాన్యానికి సంబంధించి కొనుగోలు ధర ఒప్పందం కుదరడంతో ఈ నామ్ ద్వారా కొనుగోలు పునరుద్దరించారు.

**PTC, JANGOAM**

**KOMATI REDDY:**

బిఆర్ఎస్ పార్టీ రానున్న లోక్ సభ ఎన్నికల్లో తుడుచుకుపెట్టుకు పోతుందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండలో ఈరోజు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడలేదని చంద్రశేఖరరావు చేసిన వ్యాఖ్యలను తిప్పికొడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముట్టుకుంటే బిఆర్ఎస్ పునాదులు కదులుతాయని హెచ్చరించారు.

**SDP**

వరంగల్

ఎన్నికల ప్రచారం చేసే అభ్యర్థుల వాహనాలకు సువిధ ద్వారా రిటర్నింగ్ అధికారి పరిధిలో అనుమతులను మంజూరు చేయాలని వరంగల్ జిల్లా ఎన్నికల ప్రధానాధికారి పీ. ప్రావీణ్య పేర్కొన్నారు. సభలు, సమావేశాలకు సంబంధిత అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు , ఎన్నికల అధికారుల స్థాయిలో అనుమతులు మంజూరు చేయాలన్నారు. ఎస్ ఎస్ టి లు రేపు ఉదయం నుండి విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాల ని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలు తక్షణమే పూర్తి కావాలని స్పష్టం చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో అధికారులు, సిబ్బంది బియల్ఓల వివరాలు ప్రదర్శించాలన్నారు.

పిటిసి, వరంగల్

**RAIN FALL:**

రానున్న వానాకాలంలో తెలంగాణ అంతటా సాధారణ వర్షపాతం కంటే అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేసింది. ముఖ్యంగా తూర్పు తెలంగాణ జిల్లాలైన ఉమ్మడి జయశంకర్ భూపాలపల్లి , ఖమ్మం, ములుగు, వరంగల్, హనుమకొండతో పాటు సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లోని కొంత భాగంలో అధిక వర్షపాతం నమోదవుతుందని పేర్కొంది. ఈ మేరకు జూన్ -సెప్టెంబరు నెలల మధ్య వర్షాల ప్రభావంపై హైదరాబాద్ వాతావరణ కేంద్రం నివేదిక విడుదల చేసింది. నైరుతి రుతుపవనాలు జూన్ 8, 11వ తేదీల మధ్య తెలంగాణలోకి ప్రవేశిస్తాయని భావిస్తున్నామని తెలిపింది . ఆ వెంటనే వానలు ప్రారంభమై జులైలో భారీ వర్షాలు నమోదవుతాయని వివరించింది . ఆగస్టులో సాధారణ వర్షాలు కొనసాగుతూ తిరిగి సెప్టెంబర్లో అధికంగా కురుస్తాయని నివేదికలో అధికారులు తెలియజేశారు.

**DESK**

**BUS PASS:**

జంట నగరాలలో ప్రయాణికుల కోసం ఎంఎంటిఎస్-ఆర్టిసి కంబైన్డ్ బస్ పాస్ ను దక్షిణ మధ్య రైల్వే పునరుద్ధరించింది. ఎంఎంటిఎస్ రైళ్లల్లో, ఆర్టిసి బస్సుల్లో ప్రయాణించేందుకు ఈ బస్ పాస్ ఉపయోగపడుతుంది. గతంలో 1,050 రూపాయలు చార్జి ఉన్న ఆ బస్ పాస్ ఇప్పుడు 1,350

రూపాయలకు పెరిగింది. జంట నగరాల్లోని అన్ని ఎంఎంటిసి రైల్వే స్టేషన్లలోని టికెట్ కౌంటర్లలో ఈ కంబైన్డ్ బస్ పాస్ ను జారీ చేస్తారు.

PN

**KTR:** BRS working President KT Ramarao expressed serious concern about the BJP's intentions to amend the constitution and scrap reservations for SC and ST communities if they return to power. Speaking at a gathering in the Adilabad parliament constituency, KTR explained the potential threads pose to marginalized communities. He said that prominent BJP leaders from Uttar Pradesh, Karnataka openly declared that achieving a two thirds majority in the upcoming Loksabha elections could lead to a constitutional amendment aimed at removing SC and ST reservations. KTR appealed to the Dhalith and tribal communities to recognize the BJP strategy and vote accordingly. He called on his supporters to actively counter the negative campaigns from both BJP and congress, underlining the importance of upcoming elections for the future of Telangana State and party. DESK---11

**NOTIFICATION**: The Notification for the 4th phase of Loksabha election will be issued tomorrow. Elections will be held in 96 Loksabha seats in 9 States and 1 Union Territory in this phase. All 17 seats of Telangana, all 25seats of AP will go polls in 4th phase. 4th phase Polling will be held on 13th May, In Telangana all arrangements were completed for filing of nominations in 17 seats from tomorrow. The last date of the filing of nominations is 25th of this month. Scrutiny will be held on 26th. The last date for withdrawals will be 29th of this month. The notifications for the cantonment by election will also be issued tomorrow. In Andhra Pradesh notification for 175 assembly seats will also be issued tomorrow. DESK----9

**EC KCR**: The election commission of India has issued notices to BRS chief and former chief minister K Chandrashekar Rao for allegedly violating the election code. Congress leader Niranjan Reddy lodged a complaint with the election commission against KCR for his alleged inappropriate comments about Chief Minister Revanth Reddy during the Sircilla election meeting. The election commission was asked KCR to explain his stand his respect to his remarks by 11 am tomorrow. The election commission also stated that in the event of no response from him within the stipulated time, the commission will take appropriate action. PN---8

**SRIRAMA NAVAMI:** People today celebrated Srirama navami festival with devotion and religious fervour. Seetharama Kalayanam was performed in Ram temples and special pandals erected at major junctions of the towns and cities across Telangana. Thousands of devotees have witnessed the celestial wedding at Seetharama Chandra swamy temple in Badrachalam town on the occasion of Ram